- ప్రాథమికోన్నత స్థాయి విద్యకోసం SCF - 2011 మౌళిక సూత్రాలు, గణిత ఆధార పత్రం, నిర్బంధ ఉచిత విద్యహక్కు చట్టం – 2009 ఆధారంగా సిలబస్‌ను తయారుచేసుకొని ప్రస్తుత పాఠ్యపుస్తకాలను రూపొందించారు.
- గణితంలోని వివిధ శాఖలైన సంఖ్యావ్యవస్థ, అంకగణితం, బీజగణితం, రేఖాగణితం, క్షేత్రమితి మరియు సాంఖ్యక శాస్త్రాలకు సంబంధించిన విషయాలను 14 అధ్యాయాల్లో పొందుపరచారు.
- ఈ అధ్యాయాలు గణితంలో నిర్ధారించిన విషయ నైపుణ్యాలు, సమస్యా సాధన, కారణాలు చెప్పడం మరియు నిరూపణలు చేయడం, వ్యక్తపరచడం, వివిధ విషయాలను సంధానం చేయడం, ప్రాతినిధ్యపరచడం వంటి విద్యా ప్రమాణాలను పిల్లలు సాధించడానికి దోహదపడుతాయి. అమరికల పరిశీలన (observation of patterns), ఆగమనం ద్వారా సాధారణీకరించడం, అనుగమన ఆలోచనలు, తార్కిక ఆలోచనలు, వివిధ పద్ధతులలో సమస్యలను పరిష్కరించడం, ప్రశ్నించడం, పరస్పర చర్చలు వంటి నైపుణ్యాలను విద్యార్థులలో అభివృద్ధిపరచే దిశగా అధ్యాయాలు రూపొందించారు.
- ప్రాథమిక స్థాయిలో పిల్లలు అభ్యసించిన సామర్థ్యాలను ఆధారంగా చేసుకొని ఉదాహరణలు, కృత్యాలు, సన్నివేశాలను ఈ పుస్తకంలో పొందుపరచారు. దీని వల్ల పిల్లలు ఉత్సాహంగా కృత్యాల్లో పాల్గొని గణిత అధ్యయనంలో ఆనందాన్ని పొందుతారు.
- ఈ పుస్తకంలో పొందుపరచిన విద్యా ప్రమాణాలను పిల్లలందరూ సాధించడానికి అధ్యాయాలలో సూచించిన విధంగా చర్చల్లో, కృత్యాలలో విద్యార్థులు నిరంతరం పాల్గొనేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి.
- ఉపాధ్యాయుడు కేవలం అధ్యాయాన్ని పూర్తి చేయడం అర్థవంతం కాదు. అధ్యాయం పూర్తయిందని భావించాలంటే సిలబస్‌లో ఇచ్చిన నైపుణ్యాలను మరియు నిర్దేశించిన విద్యా ప్రమాణాలను విద్యార్థులు ప్రదర్శించగలగాలి.
- ప్రతీ అధ్యాయంలోని ప్రశ్నల గురించి పిల్లలందరూ ఆలోచించడానికి, సమాధానాలు కనుక్కోడానికి తగు ప్రోత్సాహం ఇవ్వాలి. ఇటువంటి ప్రశ్నలు విద్యార్థుల్లో తార్కిక, ఆగమన, నిగమన విధానాలలో ఆలోచించే విధంగా దోహదపడతాయి.
- గణిత విషయాలను నేర్చుకోవడంలో అర్థంచేసుకోవడం, వాటిని సాధారణీకరించడం ప్రధానమైనవి. విద్యార్థులు మొదట నేర్చుకొనే విషయం ఆవశ్యకతను గుర్తించడం, తర్వాత అవగాహన చేసుకోవడం ద్వారా సమస్యలను తమకు తాముగా పరిష్కరించి అందులోని సత్యాలను సాధారణీకరించుకొంటారు. ప్రతీ అధ్యాయంలో పిల్లలు భావనలు ఏర్పరచుకొనేలా, వాటిని అర్థం చేసుకుని తదుపరి అభ్యసనంలో వినియోగించేలా ప్రతి అధ్యాయంలో దృష్టి పెట్టాలి.

SCERT, TELANGANA

- Clear illustrations and suitable pictures are given wherever it was found connection and corrects the misconnection necessary.

- Exercises of 'Do This' and 'Try This' are given extensively after completion of each concept. Exercises given under 'Do This' are based on the concept taught. After teaching of two or three concepts some exercises are given based on them. Questions given under 'Try This' are intended to test the skills of generalization of facts, ensuring correctness of statements, questioning etc., 'Do This' exercise and other exercises given are supposed to be done by students on their own. This process helps the teacher to know how far the students can fare with the concepts they have learnt. Teacher may assist in solving problem given in 'Try This' sections.

- Students should be made to digest the concepts given in "what have we discussed" completely. The next chapter is to be taken up by the teacher only after satisfactory performance by the students in accordance with the academic standards designated for them (given at the end).

- Teacher should prepare his own problems related to the concepts besides solving the problems given in the exercises. Moreover students should be encouraged to identify problems from day- to-day life or create their own problems.

- Above all the teacher should first study the textbook completely thoroughly and critically. All the given problems should be solved by the teacher well before the classroom teaching.

- Teaching learning strategies and the expected learning outcomes, have been developed class wise and subject-wise based on the syllabus and compiled in the form of a Hand book to guide the teachers and were supplied to all the schools. With the help of this Hand book the teachers are expected to conduct effective teaching learning processes and ensure that all the students attain the expected learning outcomes.

SCERT TELANGANA

- సందర్భానుసారంగా వివరణలు, పొందుపరిచిన చిత్రాలు సరైన అవగాహన కల్పించి అపోహలను తొలగించడానికి దోహదపడుతాయి.

- భావనలపై అవగాహన కల్పించిన తర్వాత వాటికి సంబంధించిన **"ఇవి చేయండి", "ప్రయత్నించండి"** లాంటి అభ్యాసాలను విస్తృతంగా ఇచ్చారు. **"ఇవి చేయండి"** అనేవి నేర్పిన భావన మీద ఆధారపడినవి. అభ్యాసాలు రెండు మూడు భావనలు నేర్పించిన తర్వాత వెనువెంటనే సాధన కోసం ఉద్దేశించినవి. వీటిని పిల్లలతో తమకు తాముగా గాని, జట్లలో గాని చేయించాలి. **"ప్రయత్నించండి"** అనే అభ్యాసాలు పిల్లల్లో సత్యాలకు సంబంధించిన సాధారణీకరణలు చేసుకోవడానికి, సరిచూసుకోవడానికి దోహదం చేస్తాయి. ఈ క్రమంలో అవసరం మేరకు సహాయ సహకారాలను ఉపాధ్యాయులు పిల్లలకు అందించాలి. ఇలా చేయడం వల్ల పిల్లలు ఏ మేరకు నేర్చుకున్నారో తెలుసుకోవచ్చు.

- అధ్యాయాల్లో చివరగా పొందపరచిన **"మనం నేర్చుకొన్నవి"** అనే శీర్షిక కింద ఉన్న అంశాలు విద్యా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని క్రోడీకరించబడ్డాయి. కాబట్టి వీటిని పిల్లలందరూ సంపూర్ణంగా సాధించాలి. ఇలా నేర్చుకొన్న నైపుణ్యాలన్నింటిని పిల్లలందరూ ప్రదర్శించగలరని నిర్ధారించుకొన్న తర్వాతనే తదుపరి అధ్యాయం ప్రారంభించాలి.

- అధ్యాయాల్లో ఇచ్చిన అభ్యాసాలతోబాటు ఉపాధ్యాయుడు కూడా మరికొన్ని సమస్యలను సొంతంగా తయారుచేసుకోవాలి. అలాగే పిల్లలు కూడా నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను గణితాన్ని ఉపయోగించి సాధించేట్లు, సొంతంగా సమస్యలు తయారు చేసేట్లు ప్రోత్సహించాలి.

- పై అంశాల్ని విజయవంతంగా అమలు చేయడానికి ఉపాధ్యాయులు తప్పని సరిగా గణిత పుస్తకాన్ని సమూలంగా, సమగ్రంగా, విమర్శనాత్మకంగా అధ్యయనం చేయాలి. ఇందుకోసం పుస్తకంలోని అభ్యాసాలలోని అన్ని సమస్యలను తాను చేసిచూడాలి. ఆ తర్వాతనే బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించాలి.

- ఉపాధ్యాయుల మార్గదర్శనం కోసం బోధనాభ్యసన వ్యూహాలను, ఆశించిన అభ్యసన ఫలితాలను, తరగతి వారీగా, విషయం వారీగా, సిలబస్ వారీగా కరదీపిక రూపంలో తయారుచేసి పాఠశాలలకు అందివ్వడం జరిగింది. ఈ కరదీపిక సహాయంతో ఉపాధ్యాయులు ఉత్తమ బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించి తద్వారా విద్యార్థులందరూ ఆశించిన అభ్యసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలి.

SCERT, TELANGANA

# Syllabus

| Area & Chapters | Syllabus Description |
|---|---|
| **Number System (60 hrs)**<br>**1. Knowing our Numbers:**<br>**2. Whole Numbers**<br>**3. Playing with Numbers**<br>**6. Integers**<br>**7. Fractions and Decimals** | **(i) Knowing our Numbers**<br>• Consolidating the sense ofNumber up to 99,999; Estimation of numbers,Comparison of numbers; Place value (recapitulation and extension); connectives: use of symbols =, <, > ; Use of brackets.<br>• Word problems on number operations involving large numbers up to a maximum of 6 digits in the answer (This would include conversions of units of length & mass from the larger to the smaller units).<br>• Estimation of outcome of number operations.<br>• Introduction to large numbers (a) up to lakhs and ten lakhs(b) up to crores and ten crores·International system of numbers (Millions..) |
| | **(ii) Whole numbers**<br>• Natural numbers, whole numbers.<br>• Properties of numbers (closure, commutative, associative, distributive, additive identity, multiplicative identity).<br>• Number line. Seeing patterns, identifying and formulating rules to be done by children.<br>• Utility of properties in fundamental operations. |
| | **(iii) Playing with Numbers**<br>• Consolidating divisibility rules of 2,3,5,6,9,10.<br>• Discovering divisibility rules of 4,8,11 through observing patterns.<br>• Multiples and factors, Even/odd numbers, prime/composite numbers, Co-prime numbers.<br>• Prime factorization, every number can be written as products of prime factors.<br>• HCF and LCM BY prime factorization and division method.<br>• Property: LCM × HCF = product of twonumbers.<br>• LCM & HCF of co-primes.<br>• Importance of Zero, and its properties |
| | **(iv) Negative Numbers and Integers**<br>• How negative numbers arise, models of negative numbers, connection to daily life, ordering of negative numbers, representation of negative numbers on number line.<br>• Children to see patterns, identify and formulate rules.<br>• Understanding the definition of integers, identification of integers on the number line.<br>• Operation of addition and subtraction of integers, showing the operations on the number line (Understanding that the addition of negative integer reduces the value of the number).<br>• Comparison of integers, ordering of integers. |

SCERT, TELANGANA

# సిలబస్

| అధ్యాయాలు | విషయ వివరణ |
|---|---|
| సంఖ్యా వ్యవస్థ (60 గంటలు) (i) సంఖ్యల పరిచయం (ii) పూర్ణాంకాలు (iii) సంఖ్యలతో ఆడుకోవడం (iv) పూర్ణ సంఖ్యలు (v) భిన్నాలు మరియు దశాంశ భిన్నాలు | (i) సంఖ్యల పరిచయం; (ii) పూర్ణాంకాలు; (iii) సంఖ్యలతో ఆడుకోవడం; (iv) ఋణ సంఖ్యలు మరియు పూర్ణ సంఖ్యలు |

**(i) సంఖ్యల పరిచయం**

- 99,999 వరకు సంఖ్యల స్వభావాన్ని అవగాహన చేసుకొనుట. సంఖ్యలను అంచనా వేయటం. సంఖ్యలను పోల్చటం. స్థానవిలువలు - పునశ్చరణ, విస్తరణ. సంయోజకాలు, సంజ్ఞల వినియోగం (=, <,>)
- చతుర్విధ ప్రక్రియలపై పద సమస్యలు. (గరిష్ఠంగా 6-అంకెల సంఖ్యలు వచ్చే వరకు). పొడవు, బరువుల ప్రమాణాల మార్పిడి.
- చతుర్విధ ప్రక్రియలలోని సమాధానాలను అంచనా వేయడం. (పద సమస్యల ద్వారా)
- పెద్ద సంఖ్యల పరిచయం. (అ) ఒక లక్ష మరియు పది లక్షలు వరకు (ఆ) ఒక కోటి మరియు పది కోట్ల వరకు • అంతర్జాతీయ సంఖ్యా మానము (మిలియన్‌లు ....)

**(ii) పూర్ణాంకాలు**

- సహజ సంఖ్యలు, పూర్ణాంకాలు.
- సంఖ్యల ధర్మాలు (సంవృత, స్థిత్యంతర, సహచర, విభాగ న్యాయాలు, సంకలన తత్సమాంశము, గుణకార తత్సమాంశము).
- సంఖ్యారేఖ : సంఖ్యా క్రమాలను పరిశీలించటం. సూత్రాలను గుర్తించటం, తయారు చేయటం.
- చతుర్విధ ప్రక్రియలలోని ధర్మాల వినియోగం.

**(iii) సంఖ్యలతో ఆడుకోవడం**

- 2,3,5,6,9 మరియు 10ల భాజనీయతా సూత్రాలను క్రోడీకరించటం.
- క్రమాలను పరిశీలించుట ద్వారా 4, 8 మరియు 11ల భాజనీయతా సూత్రాలను కనుగొనటం.
- గుణిజాలు, కారణాంకాలు. సరి, బేసి సంఖ్యలు. ప్రధాన, సంయుక్త సంఖ్యలు. పరస్పర ప్రధాన సంఖ్యలు.
- ప్రధాన కారణాంక విభజన. ఒకటి కన్నా పెద్దదైన ప్రతి సంఖ్యను ప్రధాన కారణాంకాల లబ్ధంగా వ్రాయటం.
- గ.సా.భా మరియు క.సా.గు. లను కారణాంక విభజన పద్ధతి, భాగాహార పద్ధతి ద్వారా కనుగొనుట.
- ధర్మం : రెండు సంఖ్యల లబ్ధము = వాటి క.సా.గు. × గ.సా.భా.
- పరస్పర ప్రధాన సంఖ్యల క.సా.గు మరియు గ.సా.భా.
- సున్నా ప్రాధాన్యత మరియు దాని ధర్మాలు.

**(iv) ఋణ సంఖ్యలు మరియు పూర్ణ సంఖ్యలు**

- ఋణ సంఖ్యల ఆవశ్యకత. ఋణ సంఖ్యల నమూనాలు. ఋణ సంఖ్యలకు నిత్య జీవిత అవసరాలకు గల సంబంధం. ఋణ సంఖ్యల క్రమానుగతం. సంఖ్యా రేఖాపై ఋణ సంఖ్యలను గుర్తించటం.
- సంఖ్యా క్రమాలను పరిశీలించటం, సూత్రాలను గుర్తించటం, తయారు చేయటం.
- పూర్ణ సంఖ్యల నిర్వచనాన్ని అవగాహన చేసుకొనటం. సంఖ్యా రేఖపై పూర్ణసంఖ్యలను గుర్తించటం.
- పూర్ణ సంఖ్యల సంకలన, వ్యవకనాలు. సంఖ్యా రేఖపై ఈ ప్రక్రియలను సూచించటం (ఋణ పూర్ణసంఖ్యలను సంఖ్యలకు కలిపితే వాటి విలువ తగ్గుతుందని అవగాహన చేసుకొనటం).
- పూర్ణ సంఖ్యలను పోల్చటం, క్రమంలో ఉంచటం.

SCERT, TELANGANA

| | |
|---|---|
| | **(v) Fractions and Decimals**<br>• Revision of what a fraction is,Fraction as a part of whole.<br>• Representation of fractions (pictorially and on number line)<br>• Fraction as a division, proper, improper & mixed fractions<br>• Equivalent fractions, like , unlike fractions, comparison of fractions.<br>• Addition and subtraction of fractions.<br>• Word problems (Avoid large and complicated calculations).<br>• Estimates the degree of closeness of a fractions (1/2, ¼, ¾ etc.,).<br>• Review of the idea of a decimal fraction<br>• Place value in the context of decimal fraction.<br>• Inter conversion of fractions and decimal fractions (avoid recurring decimals at this stage).<br>• Word problems involving addition and subtraction of decimals (word problems should involve two operations) Contexts: money, mass, length temperature. |
| **Algebra (15 hrs)**<br>**9. Intrtoduction Algebra** | **Intrtoduction Algebra**<br>• Introduction to variable through patterns and through appropriate word problems and generalizations (example $5 \times 1 = 5$ etc.).<br>• Generate such patterns with more examples.<br>• Introduction to unknowns through examples with simplecontexts (single operations).<br>• Number forms of even and odd ( 2n, 2n+1).<br>• Solving simple equations by trial and error method. |
| **Arthematic (15hrs)**<br>**11. Ratio and Proportion** | **Ratio and Proportion**<br>• Concept of Ratio<br>• Proportion as equality of tworatios<br>• Unitary method (with only direct variation implied)<br>• Word problems<br>• Understanding ratio and proportion in Arithmetic |
| **Geometry (65 hrs)**<br>**4. Basic geometrical ideas** | **Basic geometrical ideas (2-D)**<br>• Introduction to geometry. Itslinkage with and reflection ineveryday experience.<br>• Line, line segment, ray, open and closed figures.<br>• Interior and exterior of closedfigures.<br>• Curvilinear and linear boundaries<br>• Angle — Vertex, arm, interiorand exterior,<br>• Triangle — vertices, sides, angles, interior and exterior, altitude andmedian.<br>• Quadrilateral — Sides, vertices,angles, diagonals, adjacent sidesand opposite sides (only convexquadrilateral are to be discussed), interior and exterior of aquadrilateral.<br>• Circle — Centre, radius,diameter, interior and exterior, arc, chord ,sector, segment, semicircle, circumference, |

SCERT, TELANGANA

| | |
|---|---|
| | **(v) భిన్నాలు మరియు దశాంశ భిన్నాలు**<br>• భిన్నం అంటే ఏమిటో పునర్విమర్శ చేయటం. భిన్నాన్ని మొత్తంలో కొంత భాగంగా చెప్పటం<br>• సంఖ్యారేఖపై పట సహాయంతో భిన్నాలను సూచించటం<br>• భిన్నాన్ని ఒక భాగాహారంగా చెప్పటం. క్రమ, అపక్రమ, మిశ్రమ భిన్నాలు<br>• సమాన భిన్నాలు. సజాతి, విజాతి భిన్నాలు. భిన్నాలను పోల్చడం<br>• భిన్నాల సంకలన, వ్యవకనాలు<br>• పద సమస్యలు (క్లిష్ట మరియు పెద్ద గణనలు లేకుండా)<br>• సామీప్యత పరిమాణాన్ని అంచనా వేయడం (¼, ¾.....)<br>• దశాంశ భిన్నాల భావన పునర్విమర్శ<br>• దశాంశ భిన్నాలలో స్థాన విలువలు<br>• దశాంశ భిన్నాలు, సామాన్య భిన్నాల పరస్పర మార్పిడి (ఆవృత దశాంశాలు తప్ప)<br>• దశాంశాలపై సంకలన, వ్యవకలనాలతో పద సమస్యలు (రెండు ప్రక్రియలపై)<br>(ద్రవ్య, భార, దైర్ఘ్యలపై సమస్యలు) |
| **బీజ గణితం**<br>**(15 గంటలు)**<br>**బీజ గణిత పరిచయం** | **బీజ గణిత పరిచయం**<br>• సంఖ్యా క్రమాలు, పద సమస్యలు మరియు సాధారాణీకరణల ద్వారా బీజాల (చరరాశుల) పరిచయం. (ఉదా : 5×1=5 మొ॥నవి).<br>• తగినన్ని ఉదాహరణలతో అమరికలు క్రమాలు తయారు చేయడం.<br>• ఉదాహరణల ద్వారా అవ్యక్తరాశుల పరిచయం (ఒకే ఒక ప్రక్రియతో కూడినట్టివి)<br>• సరి, బేసి సంఖ్యల సాధారణ రూపాలు (2n, 2n+1).<br>• యత్నదోష పద్ధతి ద్వారా సమీకరణాల సాధన |
| **అంకగణితం**<br>**11. నిష్పత్తి మరియు అనుపాతము**<br>**(15 గంటలు)** | **నిష్పత్తి మరియు అనుపాతము**<br>• నిష్పత్తి భావన<br>• అనుపాతాన్ని రెండు నిష్పత్తుల సమానత్వంగా సూచించడం<br>• ఏకవస్తు మార్గము (అనులోమాను పాతం మాత్రమే)<br>• పద సమస్యలు<br>• అంక గణితంలో నిష్పత్తి, అనుపాతాలను అవగాహన చేసుకొనటం. |
| **రేఖా గణితం**<br>**(65 గంటలు)**<br>**(i) ప్రాథమిక జ్యామితి భావనలు** | **ప్రాథమిక జ్యామితి భావనలు (2-D)**<br>• జ్యామితి పరిచయం. నిత్యజీవిత సంబంధం మరియు అన్వయం.<br>• సరళరేఖ, రేఖాఖండం మరియు కిరణం. సంవృత మరియు వివృత పటాలు.<br>• సంవృత పటాల అంతరం మరియు బాహ్యం<br>• రేఖీయ, వక్రరేఖీయ అంచులు.<br>• కోణం, శీర్షం, కోణ భుజం, కోణ అంతరం, కోణ బాహ్యం<br>• త్రిభుజము – శీర్షాలు, భుజాలు, కోణాలు. త్రిభుజ అంతరం, త్రిభుజ బాహ్యం, లంబరేఖ, మధ్యగతరేఖ.<br>• చతుర్భుజం– భుజాలు, శీర్షాలు, కోణాలు, కర్ణాలు, ఆసన్న భుజాలు, అభిముఖ భుజాలు / కుంభాకార చతుర్భుజాలకు మాత్రమే), చతుర్భుజ అంతరం–బాహ్యం.<br>• వృత్తం– కేంద్రం, వ్యాసార్ధం, వ్యాసం, వృత్త అంతరం–బాహ్యం. చాపము, జ్యా, సెక్టర్ (త్రిజ్యాంతరం), వృత్త ఖండం, అర్ధవృత్తం, వృత్త పరిధి. |

SCERT, TELANGANA

| | |
|---|---|
| **5. Measures of Lines and Angles**<br>**12. Symmetry**<br>**13. Practical Geometry**<br>**14. Understand-ing 3D, 2D Shapes** | **Measures of Lines and Angles:**<br>• Measure of Line segment.<br>• Measure of angles.<br>• Types of angles- acute, obtuse, right, straight, reflex, completeand zero angle.<br>• Pair of lines Intersecting and perpendicular lines Parallel lines. |
| | **Symmetry:**<br>• Observation and identification of 2-D symmetrical objects for reflection symmetry.<br>• Operation of reflection (taking mirror images) of simple 2-D objects.<br>• Recognising reflection symmetry (identifying axes). |
| | **Practical Geometry (Constructions):**<br>• Drawing of a line segment (using Straight edge Scale, protractor, compasses).<br>• Construction of circle.<br>• Perpendicular bisector.<br>• Construction of angles (usingprotractor)<br>• Angle 60°, 120° (UsingCompasses)<br>• Angle bisector - making anglesof 30°, 45°, 90° etc. (usingcompasses)<br>• Angle equal to a given angle(using compass)<br>• Drawing a line perpendicular toa given line from a point<br>a) onthe line b) outside the line. |
| | **Understand-ing 3D, 2D Shapes:**<br>• Polygons- Introduction, regular and irregular polygons (upto pentagon).<br>• Identification of 3-D shapes: Cubes, cuboids, cylinder, sphere, cone, prism (triangular), pyramid (triangular and square). Identification and locating in the surroundings<br>• Elements of 3-D figures. (Faces, edges and vertices)<br>• Nets for cube, cuboids, cylinders,cones and tetrahedrons. |
| **Mensuration (15 hrs)**<br>**10. Perimeter and Area** | **Perimeter and Area:**<br>• Introduction and general understanding of perimeter using many shapes.<br>• Shapes of different kinds with the same perimeter.<br>• Concept of area, Area of a rectangle and a square Counter examples to different misconnects related to perimeter and area.<br>• Perimeter of a rectangle – and its special case – a square.<br>• Deducing the formula of the perimeter for a rectangle and then a square through pattern and generalisation. |
| **8. Data Handling**<br>**(10 hrs)** | **Data Handling:**<br>• What is data.<br>• Collection and organisation ofdata - examples of organisingit in tally marks and a table.<br>• Pictograph- Need for scaling inpictographs interpretation &construction.<br>• Making bar graphs for given data, interpreting bar graphs. |

SCERT, TELANGANA

| | |
|---|---|
| **5. రేఖలు మరియు కోణముల కొలతలు**<br>**12. సౌష్ఠవము (పరావర్తనం)**<br>**13. ప్రాయోగిక జ్యామితి**<br>**14. త్రిమితీయ ద్విమితీయ ఆకృతుల అవగాహన** | **రేఖలు మరియు కోణముల కొలతలు**<br>• రేఖా ఖండం కొలత<br>• కోణాల కొలతలు<br>• కోణాల రకాలు. అల్ప – అధిక, లంబ, సరళ, పరావర్తన మరియు సంపూర్ణ కోణాలు; శూన్య కోణం<br>• ఖండన రేఖలు, లంబ రేఖలు, సమాంతర రేఖలు |
| | **సౌష్ఠవము (పరావర్తనం)**<br>• పరావర్తన సౌష్ఠవానికి తగిన ద్విమితీయ ఆకృతులను గుర్తించటం మరియు పరిశీలించటం.<br>• పరావర్తన ప్రక్రియలు. సాధారణ ద్విమితీయ ఆకృతులు ప్రతిబింబాలు పట్టడం<br>• పరావర్తన సౌష్ఠవాన్ని గుర్తించడం (అక్షాలను గుర్తించుట) |
| | **ప్రాయోగిక జ్యామితి (నిర్మాణాలు)**<br>• రేఖాఖండ నిర్మాణం. (స్కేలు, వృత్త లేఖిని, కోణమానిని సహాయంతో)<br>• వృత్తం గీయటం<br>• లంబ సమద్వి ఖండన రేఖ<br>• కోణం నిర్మించుట (కోణమానినితో)<br>• $60^0$, $120^0$ లను వృత్త లేఖినితో నిర్మించుట<br>• కోణ సమద్విఖండన రేఖలు ($30^0$, $45^0$ మరియు $90^0$ ఏర్పడునట్లు, వృత్తి లేఖినితో)<br>• వృత్త లేఖినితో ఇచ్చిన కోణానికి సమానమైన కోణాన్ని నిర్మించుట<br>• ఇచ్చిన రేఖకు లంబ రేఖలను గీయటం<br>అ) రేఖపై గల బిందువు వద్ద ఆ) రేఖపై లేనట్టి బిందువు నుండి |
| | **త్రిమితీయ, ద్విమితీయ ఆకృతుల అవగాహన**<br>• సాధారణ బహుభుజాలు – పరిచయం. క్రమ, క్రమేతర పంచభుజుల వరకు.<br>• త్రిమితీయ ఆకృతులను గుర్తించటం. సమఘనం, దీర్ఘ ఘనం, స్థూపము, గోళము, శంఖువు, పట్టకం (త్రిభుజాకార), పిరమిడ్ (త్రిభుజాకార, చతురస్ర)లను పరిసరాలలో గుర్తించడం.<br>• త్రిమితీయ ఆకృతుల (ఘనాల) మూలకాలు, ముఖాలు, అంచులు, శీర్షాలు<br>• సమఘనం, దీర్ఘ ఘనం, స్థూపం, శంఖువుల వలచిత్రాలు మరియు చతుర్మిఖీయాలు. |
| **క్షేత్ర గణితం**<br>**(15 గంటలు)**<br>**10. చుట్టుకొలత మరియు వైశాల్యం** | **చుట్టుకొలత భావన, మరియు వైశాల్యం**<br>• వివిధ ఆకారాల ద్వారా చుట్టుకొలత భావన పరిచయం, అవగాహన<br>• ఒకే చుట్టుకొలత కలిగిన వివిధ ఆకారాలు<br>• వైశాల్యం భావన. చతురస్ర వైశాల్యం, దీర్ఘ చతురస్ర వైశాల్యం, చుట్టుకొలత, వైశాల్యాలకు సంబంధించిన దురభిప్రాయాలకు ప్రత్యుదాహరణలు ఇవ్వడం<br>• దీర్ఘ చతురస్రం చుట్టుకొలత, చతురస్రం యొక్క చుట్టుకొలత ప్రత్యేక సందర్భంగా<br>• దీర్ఘచతురస్రం, చతురస్రం చుట్టుకొలత, వైశాల్యాల సూత్రాలను ఉదాహరణల ద్వారా సాధారణీకరించడం |
| **దత్తాంశ నిర్వహణ**<br>(10 గంటలు) | **దత్తాంశ నిర్వహణ**<br>• దత్తాంశం అంటే ఏమిటి?<br>• దత్తాంశ సేకరణ మరియు నిర్వహణ. దత్తాంశ నిర్వహణ – గణన చిహ్నాలు – పట్టికలకు ఉదాహరణ.<br>• పట చిత్రాలు. పట చిత్రాలలో "స్కేలు" ఆవశ్యకత. పట చిత్రాల నిర్మాణము మరియు, వివరణ.<br>• కమ్మీ రేఖా చిత్రాలను ఇచ్చిన దత్తాంశానికనుగుణంగా నిర్మించటం, కమ్మీరేఖ చిత్రాల వివరణ. |

SCERT, TELANGANA

# Academic Standards

| CONTENT | ACADEMIC STANDARDS | |
|---|---|---|
| **Number system**<br>**1. Knowing our numbers** | **Problem Solving** | • Word problems on number operations involving large numbers up to a maximum of 5 digits in the answers.<br>• Conversions of units of length and mass. |
| | **Reasoning, Proof** | • Estimation of outcome of number operations.<br>• Comparison of numbers up to large numbers with concept of place value.<br>• Formation of different numbers by using given numbers and select biggest, smallest among them. |
| | **Communication:** | • Writes any five digit numbers in words and vice versa.<br>• Comparison of five digit numbers using the symbols <,>,=. |
| | **Connections:** | • Understands the Usage of large numbers in daily life (village population, income from land, etc.) |
| | **Representation:** | • Expresses the numbers into expanded and compact form By using unit, ten, hundred, thousand blocks represents numbers through them. |
| **2. Whole numbers** | **Problem Solving** | • ______ |
| | **Reasoning, Proof** | • Verification of properties of whole numbers such as closure, associative, inverse, identity, distributive, commutative (+.-.x) |
| | **Communication:** | • Understands the need of whole number instead of natural numbers. |
| | **Connections:** | • Finds the usage of whole numbers from their daily life.<br>• Understands the relation between N, and W. |
| | **Representation:** | • Represents the whole numbers on the number line. |
| **3. Playing with Numbers** | **Problem Solving** | • Simplification of numerical statements involving two or more brackets<br>• Tests the divisibility rules<br>• Understands the use of LCM and HCF in different situations and find them in division, prime factorization method. |

SCERT, TELANGANA

# విద్యా ప్రమాణాలు

| అధ్యాయాలు | విషయ వివరణ | |
|---|---|---|
| సంఖ్యా వ్యవస్థ<br>1. మన సంఖ్యలను తెలుసుకొందాం | సమస్యా సాధన | • సమాధానం గరిష్ఠంగా 5 అంకెల సంఖ్యల వచ్చేట్లు సంఖ్యా ప్రక్రియల పై పద సమస్యలు.<br>• మితి, ద్రవ్యరాశి ప్రమాణాల మార్పిడి |
| | కారణాలు చెప్పడం నిరూపణలు చేయడం | • సంఖ్యా ప్రక్రియలలో ఫలితాన్ని అంచనా వేయడం.<br>• స్థాన విలువల భావనతో పెద్ద సంఖ్యలను పోల్చడం<br>• ఇచ్చిన అంకెలతో వేర్వేరు సంఖ్యలను తయారు చేసి పెద్ద సంఖ్యను ఎన్నుకొనడం, చిన్న సంఖ్యను ఎన్నుకొనడం. |
| | వ్యక్తపరచడం | • 5 అంకెల సంఖ్యను వ్రాసి వాక్యరూపంలో చెప్పడం. వాక్యరూపంలోని సంఖ్యను సంజ్ఞారూపంలో రాయడం<br>• 5 అంకెల సంఖ్యలను <,>,=. గుర్తుల సహాయంతో పోల్చడం. |
| | సంధానం చేయడం | • నిత్య జీవితంలో పెద్ద సంఖ్యల వినియోగాన్ని అర్థం చేసుకోవడం. ఉదాహరణకు గ్రామ జనాభా, ఆదాయం మొ॥నవి. |
| | ప్రాతినిధ్య పరచడం | • సంఖ్యలను విస్తరణ రూపంలోనూ, సంక్షిప్త రూపంలోనూ తెలపడం<br>• ఒకట్లు, పదులు, వందలు, వేల సముదాయాలతో సంఖ్యలను సూచించడం. |
| 2. పూర్ణాంకాలు | సమస్యా సాధన | • ______________ |
| | కారణాలు చెప్పడం నిరూపణలు చేయడం | • సంవృత, సహచర, స్థిత్యంతర, తత్సమాంశము, విభాగ న్యాయాలను పూర్ణాంకాలలో +, –, ×ల పరంగా సరిచూడడం |
| | వ్యక్తపరచడం | • సహజ సంఖ్యలకు బదులుగా పూర్ణాంకాల ఆవశ్యకతను అవగాహన చేసుకొనడం |
| | సంధానం చేయడం | • నిత్య జీవితంలో పూర్ణాంకాల వినియోగాన్ని కనుగొనడం.<br>• N మరియు W ల మధ్య సంబంధాన్ని అవగాహన చేసుకొనుట. |
| | ప్రాతినిధ్య పరచడం | • పూర్ణాంకాలను సంఖ్యారేఖపై గుర్తించుట |
| 3. సంఖ్యలతో ఆడుకొందాం | సమస్యా సాధన | • రెండు లేక అంతకన్నా ఎక్కువ కుండలీకరణలు ఉన్న సంఖ్యా ప్రవచనాలను సూక్ష్మీకరించటం.<br>• భాజనీయతా సూత్రాలను సరిచూడటం.<br>• క.సా.గు మరియు గ.సా.భాలను వివిధ సందర్భాలలో అవగాహన చేసుకొనుట. క.సా.గు., గ.సా.భాలను కారణాంక విభజన ద్వారా భాగాహారం ద్వారా కనుగొనుట. |

SCERT, TELANGANA

| | | |
|---|---|---|
| | **Reasoning, Proof** | • Finds the logic behind the divisibility rules.<br>• Understands the relationship between LCM and HCF of two numbers by verification, why this relation hold only in two numbers, take more than two numbers and see the pattern, conclude |
| | **Communication:** | • Uses brackets involving fundamental operations. |
| | **Connections:** | • Establishes the relation among factors.<br>• Under stands the use of LCM and HCF from their real life situations.<br>• Finds the patterns in division, multiplication tables. |
| | **Representation:** | • |
| **6. Integers** | **Problem Solving** | • Solves the problems on addition, subtraction and multiplictation involving integers. |
| | **Reasoning, Proof** | • Compares integers, and ordering of integers.<br>• Difference of +,_ between N, and Z. |
| | **Communication:** | • Understands the necessity of set of integers. |
| | **Connections:** | • Finds the connection among N,W and Z. |
| | **Representation:** | • Represents the integers on the number line.<br>• Shows the addition, subtraction on the number line. |
| **7. Fractions and Decimals** | **Problem Solving** | • Adds, subtracts, multiplies like and unlike fractions (avoid complicated, large tasks)<br>• Inter conversion of fractions and decimal fractions.<br>• Word problems involving + ,- of decimals (two operations together on money, mass, length, temperature) |
| | **Reasoning, Proof** | • ______________ |
| | **Communication:** | • ______________ |

SCERT, TELANGANA

| | | |
|---|---|---|
| | కారణాలు చెప్పడం నిరూపణలు చేయడం | • భాజనీయతా సూత్రాల వెనుక గల తార్కికతను కనుగొనును.<br>• క.సా.గు. గ.సా.భా.ల మరియు ఇచ్చిన రెండు సంఖ్యల మధ్యగల సంబంధాన్ని సరిచూచును. రెండు సంఖ్యల కన్నా ఎక్కువ సంఖ్యలను తీసుకొని ఈ సంబంధాన్ని పరిశీలించును. |
| | వ్యక్తపరచడం | • చతుర్విధ ప్రక్రియలలో కుండలీకరణాలను వినియోగించును. |
| | సంధానం చేయడం | • కారణాంకాల మధ్య సంబంధాన్ని ఏర్పరుచును<br>• నిత్యజీవితంలో క.సా.గు. మరియు గ.సా.భా.ల వినియోగాన్ని అవగాహన చేసుకొనును.<br>• గుణకార, భాగాహార పట్టికలలో క్రమాన్ని కనుగొనుము. |
| | ప్రాతినిధ్య పరచడం | • ______________ |
| 6. పూర్ణ సంఖ్యలు | సమస్యా సాధన | • పూర్ణసంఖ్యల సంకలన, వ్యవకలన, గుణకార సమస్యలను సాధించును. |
| | కారణాలు చెప్పడం నిరూపణలు చేయడం | • పూర్ణ సంఖ్యలను పోల్చును. పూర్ణ సంఖ్యలను క్రమంలో ఉంచును.<br>• N మరియు Z లలోని +, – ల మధ్య తేడాలను చెప్పును. |
| | వ్యక్తపరచడం | • పూర్ణసంఖ్యల సమితి ఆవశ్యకతను అవగాహన చేసుకొనును. |
| | సంధానం చేయడం | • N, W మరియు Z ల అనుసంధానమును కనుగొనును. |
| | ప్రాతినిధ్య పరచడం | • పూర్ణ సంఖ్యలను సంఖ్యారేఖపై గుర్తించును.<br>• సంకలనం, వ్యవకలనం, గుణకారాలను సంఖ్యారేఖపై చూపును. |
| 7. భిన్నాలు మరియు దశాంశాలు | సమస్యా సాధన | • సజాతి, విజాతి, భిన్నాల కూడికలు, తీసివేతలు, గుణకారాలు చేయును (చిన్న లెక్కలు).<br>• భిన్నాలను దశాంశ భిన్నాలను పరస్పరం మార్చిడి చేయును.<br>• దశాంశములతో సంకలన, వ్యవకనాలతో కూడిన పద సమస్యలను సాధించును. (మితి, ద్రవ్యరాశి, ద్రవ్యము మరియు ఉష్ణోగ్రత). |
| | కారణాలు చెప్పడం నిరూపణలు చేయడం | • ______________ |
| | వ్యక్తపరచడం | • ______________ |

SCERT, TELANGANA

| | | |
|---|---|---|
| | **Connections:** | • Connections between fraction, decimal fractions, decimal numbers |
| | **Representation:** | • ________________ |
| **Algebra**<br>**9. Intrtoduction Algebra** | **Problem Solving** | • Finds the value of the expression when substituting a value in place of variable (Simple expressions can be taken and single operation) |
| | **Reasoning, Proof** | • Generalizes the given patterns and express as algebra expression. |
| | **Communication:** | • Converts the real life simple contexts into Algebraic expression (vice versa) |
| | **Connections:** | • Finds the usage of algebraic expression when occurring the unknown values.<br>• Inter links the number system with algebraic system by usage of simple contexts. |
| | **Representation:** | • Represents the even, odd number in general form as 2n, 2n+1. |
| **Arithemetic**<br>**11. Ratio and Proportion** | **Problem Solving** | • Calculates inverse ratio, compound of two ratios.<br>• Solves word problem involving unitary method |
| | **Reasoning, Proof** | • Compares the given ratios.<br>• Verifies the rule of proportion involving the ratios.<br>• Gives the reasons why the same units can be taken in expressing of ratios. |
| | **Communication:** | • Write ratios in symbols and equivalent fractional form. |
| | **Connections:** | • Observes the relation between time and work, time and distance using proportions.<br>• Understands the usage of ratios and proportion in daily life problems. |
| | **Representation:** | • ________________ |

SCERT, TELANGANA

| | | |
|---|---|---|
| | **సంధాన చేయడం** | • భిన్నాలు, దశాంశములు, దశాంశ భిన్నముల మధ్య సంధానాలు. |
| | **ప్రాతినిధ్య పరచడం** | • ________________ |
| **బీజ గణితం**<br>**9. బీజ గణిత పరిచయం** | **సమస్యా సాధన** | • చరరాశి విలువను ప్రతిక్షేపించడం ద్వారా సమాసముల విలువలను కనుగొనును. (ఒకే ప్రక్రియతో కూడిన సరళ సమాసములు). |
| | **కారణాలు చెప్పడం నిరూపణలు చేయడం** | • ఇచ్చిన క్రమాలను సాధారణీకరించి బీజీయ సమాసంగా వ్యక్తపరచును. |
| | **వ్యక్తపరచడం** | • నిత్య జీవిత సందర్భాలను (సరళమైన) బీజీయ సమాస రూపంలోనూ, బీజీయ సమాసాలను నిత్య జీవిత సమస్యల రూపంలోను వ్యక్తపరచును. |
| | **సంధానం చేయడం** | • రాశుల విలువ తెలియనప్పుడు బీజీయ సమాసాల వినియోగాన్ని అవగాహన చేసుకొనును.<br>• తేలిక సందర్భాల ద్వారా సంఖ్యా వ్యవస్థను, బీజీయ వ్యవస్థను పరస్పరం సంధానించును. |
| | **ప్రాతినిధ్య పరచడం** | • సరి, బేసి సంఖ్యల సాధారణ రూపాలను $2n$, $2n+1$ లుగా తెల్పును. |
| **అంకగణితం**<br>**11. నిష్పత్తి – అనుపాతము** | **సమస్యా సాధన** | • విలోమ నిష్పత్తులను, రెండు నిష్పత్తులు ఇచ్చిన బహుళ నిష్పత్తిని కనుగొనును.<br>• ఏకవస్తు మార్గముపై పద సమస్యలను సాధించును. |
| | **కారణాలు చెప్పడం నిరూపణలు చేయడం** | • ఇచ్చిన నిష్పత్తులను పోల్చును.<br>• నిష్పత్తుల అనుపాత ధర్మాన్ని సరిచూచును.<br>• నిష్పత్తులను కనుగొనుటలో రాశులు ఒకే ప్రమాణంలో ఎందుకు ఉండాలో వివరించును. |
| | **వ్యక్తపరచడం** | • నిష్పత్తులను సంజ్ఞారూపంలో వ్రాయును మరియు వాటి సమ భిన్నాలను వ్రాయును. |
| | **సంధానం చేయడం** | • అనుపాత ధర్మాన్ని అనుసరించి కాలము పని, కాలము – దూరము మధ్య గల సంబంధాలను పరిశీలించును.<br>• నిత్యజీవిత సమస్యలలో నిష్పత్తి – అనుపాతముల వినియోగాన్ని అవగాహన చేసుకొనును. |
| | **ప్రాతినిధ్య పరచడం** | • ________________ |

SCERT, TELANGANA

| | | |
|---|---|---|
| **Geometry**<br>**4. Basic Geometrical Ideas** | **Problem Solving** | • ________________ |
| | **Reasoning, Proof** | • Differentiates the basic geometric shapes (triangle, circle, Quadrilaterals )<br>• Differentiates and compares the Quadrilaterals and triangle. |
| | **Communication:** | • Gives the example of basic geometry shapes (from surface of the surrounding objects). |
| | **Connections:** | • Visualizes the basic geometric shapes from surroundings.<br>• Understands the inter relation between various components of a circle (Circle, Semi Circle, Sector, Diameter, Radius, chord etc). |
| | **Representation:** | • Gives pictorial representation of basic geometric shapes. |
| **5. Measures of Lines and Angles** | **Problem Solving** | • Measures the given line segment |
| | **Reasoning, Proof** | • Compares the lengths of line segments by estimation and verification.<br>• Classifies the given angles.<br>• Differentiates the pair of lines as intersecting, perpendicular lines.<br>• Estimates the type of given angle.<br>• Compares the given angle.<br>• Rounds off an angle to nearest measure by estimation. |
| | **Communication:** | • Finds the usage of elementary shapes and their measurements in surroundings. |
| | **Connections:** | • Draws a line segment with given measurement.<br>• Draws the given angle using apparatus. |
| | **Representation:** | • ____________________ |

SCERT, TELANGANA

| | | |
|---|---|---|
| రేఖాగణితం<br>4. ప్రాథమిక జ్యామితి భావనలు | సమస్యా సాధన | • ____________________ |
| | కారణాలు చెప్పడం నిరూపణలు చేయడం | • ప్రాథమిక జ్యామితి ఆకారం తేడాలను (త్రిభుజం, వృత్తం, చతుర్భుజం) చెప్పును.<br>• త్రిభుజం, చతుర్భుజాలను పోల్చును, తేడాలు చెప్పును. |
| | వ్యక్తపరచడం | • పరిసరాలలోని ప్రాథమిక జ్యామితీయ ఆకారాలకు ఉదాహరణలు ఇచ్చును. |
| | సంధానం చేయడం | • పరిసరాల నుండి జ్యామితీయ ఆకారాలను దృశ్యీకరించుకొనును.<br>• వృత్తం యొక్క వివిధ భాగాల మధ్యగల పరస్పర సంబంధాన్ని అవగాహన చేసుకొనను. (వృత్తం, అర్థ వృత్తం, సెక్టర్, వ్యాసం, వ్యాసార్థం, జ్యా మొ॥నవి). |
| | ప్రాతినిధ్య పరచడం | • ప్రాథమిక జ్యామితీయ ఆకారాలను పటరూపంలో ప్రదర్శించును. |
| 5. రేఖలు, కోణముల కొలతలు | సమస్యా సాధన | • ఇచ్చిన రేఖాఖండంను కొలుచును |
| | కారణాలు చెప్పడం నిరూపణలు చేయడం | • రేఖా ఖండాల పొడవులను అంచనా వేయును, సరిచూచును.<br>• ఇచ్చిన కోణాలను వర్గీకరించును<br>• ఇచ్చిన రేఖల జతను ఖండన రేఖలుగా, లంబ రేఖలుగా విభజించును.<br>• ఇచ్చిన కోణాన్ని ఏ రకమైన కోణమో అంచనా వేయును.<br>• కోణాలను పోల్చును<br>• అంచనా ద్వారా కోణాల కొలతలను సవరించును |
| | వ్యక్తపరచడం | • పరిసరాలలో ప్రాథమిక ఆకారాల వినియోగాన్ని, కొలతలను కనుగొనును. |
| | సంధాన చేయడం | • ఇచ్చిన కొలతతో రేఖాఖండాన్ని గీయును.<br>• పరికరాల ద్వారా ఇచ్చిన కోణాలను గీయును. |
| | ప్రాతినిధ్య పరచడం | • ____________________ |

SCERT TELANGANA

| Topic | Competency | Learning outcomes |
|---|---|---|
| 12. Symmetry | Problem Solving | • Finds the symmetric axis of given 2D shapes. |
| | Reasoning, Proof | • Distinguishes symmetrical and non symmetrical shapes.<br>• Explains the reflection symmetry in the given 2D figure |
| | Communication: | • Explains reflection symmetry with its axis in 2D objects |
| | Connections: | • Observes and identify the reflective symmetry from surroundings.<br>• Appreciates the reflection symmetric nature in surroundings. |
| | Representation: | • Draws the symmetric axis in the given 2D figures |
| 13. Practical Geometry | Problem Solving | • ________________ |
| | Reasoning, Proof | • Estimates the given pair of lines whether they are perpendicular or not.<br>• Estimates the given line whether it is angle bisector or not |
| | Communication: | • Communicate how constructions made in line sigment, Circle, Perpendicualr bisector, angle, angle bisector. |
| | Connections: | • ________________ |
| | Representation: | • Draws the line segment, circle, perpendicular bisector, angle, angle bisector. |
| 14. Understand-ing 3D, 2D Shapes | Problem Solving | • ________________ |
| | Reasoning, Proof | • Differentiates polygon and regular polygon. Check whether given polynomial is regular or not. Give reasons.<br>• Differentiates the 3D shapes as per faces edges, vertices (Cube, Cuboids, Cylinder, Sphere, Cone, Prism, Pyramid) |
| | Communication: | • ________________ |

SCERT, TELANGANA

| | | |
|---|---|---|
| **12. సౌష్ఠవము** | **సమస్యా సాధన** | • ద్విమితీయ ఆకృతుల సౌష్ఠవాలను కనుగొనును. |
| | **కారణాలు చెప్పడం**<br>**నిరూపణలు చేయడం** | • సౌష్ఠవ, అసౌష్ఠవ ఆకారాల మధ్య తేడాలను వివరించును.<br>• ఇచ్చిన ద్విమితీయ ఆకారపు పరావర్తన సౌష్ఠవాన్ని వివరించును. |
| | **వ్యక్తపరచడం** | • ద్విమితీయ పటాలో పరావర్తన సౌష్ఠవాన్ని వాటి సౌష్ఠవ అక్షాలతో వివరించును. |
| | **సంధానం చేయడం** | • పరిసరాలలో పరావర్తన సౌష్ఠవాన్ని గుర్తించును, పరిశీలించును.<br>• ప్రకృతిలోని పరావర్తన సౌష్ఠవాన్ని అభినందించును |
| | **ప్రాతినిధ్య పరచడం** | • ఇచ్చిన ద్విమితీయ పటాలలోని సౌష్ఠవ అక్షాలను గీయును. |
| **13. ప్రాయోగిక జ్యామితి** | **సమస్యా సాధన** | • ____________________ |
| | **కారణాలు చెప్పడం**<br>**నిరూపణలు చేయడం** | • ఇచ్చిన రేఖల జతలు లంబాలో కాదో అంచనా వేయును.<br>• ఇచ్చిన రేఖ, కోణ సమద్విఖండన రేఖ అగునో కాదో అంచనా వేయును. |
| | **వ్యక్తపరచడం** | • రేఖాఖండం, వృత్తం, లంబ సమద్విఖండన రేఖ, కోణము, కోణ సమద్విఖండన రేఖల నిర్మాణ సోపానాలను వ్యక్తపరుచును. |
| | **సంధానం చేయడం** | • ____________________ |
| | **ప్రాతినిధ్య పరచడం** | • రేఖాఖండం, వృత్తం, లంబ సమద్విఖండన రేఖ, కోణం మరియు కోణ సమద్విఖండన రేఖలను గీయును. |
| **14. త్రిమితీయ, ద్విమితీయ ఆకారాల అవగాహన** | **సమస్యా సాధన** | • ____________________ |
| | **కారణాలు చెప్పడం**<br>**నిరూపణలు చేయడం** | • క్రమబహుభుజి, సాధారణ బహుజిల మధ్య భేదాలను వివరించును. ఇచ్చిన బహుభుజి క్రమమో కాదో కారణాలు చెప్పును.<br>• 3D ఆకారాలను ముఖాలు, అంచులు, శీర్షాల ఆధారంగా వేరు చేయును (సమఘనం, దీర్ఘ ఘనం, స్థూపం, గోళం, శంఖువు, పట్టకం, పిరమిడ్). |
| | **వ్యక్తపరచడం** | • ____________________ |

SCERT, TELANGANA

| | | |
|---|---|---|
| | **Connections:** | • Establish the relation between polygons and their names.<br>• Identifies the 3D shape by their names from surroundings.<br>• Understands the relation between cube, cuboid, cylinder and their nets. |
| | **Representation:** | • Identifies suitable objects for drawing regular polygons.<br>• Represents 3D shape as 2D on paper. |
| **Mensuration**<br>**10. Perimeter and Area** | **Problem Solving** | • Solves the problems involving perimeter and area of rectangle and square.<br>• Solves word problems |
| | **Reasoning, Proof** | • Differentiates perimeter and area of a figure.<br>• Finds the perimeter of a given figure, involving more than 2 shapes.<br>• Gives the measurements of rectangle/ square which have same area but different perimeters.<br>• Identifies the same perimeter with different shapes from given shapes.<br>• Finds errors in solving of perimeter, area and rectifying them. |
| | **Communication:** | • Perimeter / area of rectangle / square is expressed in formulae and in words also |
| | **Connections:** | • Establishes relation between units to area and perimeter. |
| | **Representation:** | • Shows the area of the polygon by shading the region. |
| **8. Data Handling** | **Problem Solving** | • Organization of raw data into classified data. |
| | **Reasoning, Proof** | • Interpretation of tabular data into verbal form. |
| | **Communication:** | • Merits, demerits of bar graphs and pictographs. |
| | **Connections:** | • Understands the usage of bar graphs, pictographs in daily life situations (Year-wise population, Annual Budget, Production of crops etc). |
| | **Representation:** | • Represents data in tally marks.<br>• Represents data in tabular forms.<br>• Represents data into bar graphs and pictographs. |

SCERT, TELANGANA

| | | |
|---|---|---|
| | **సంధాన చేయడం** | • బహుభుజులకు, వాటి పేర్లకు మధ్య సంబంధాలను నెలకొల్పును.<br>• పరిసరాలలో క్రమబహుభుజి ఆకారాల ముఖాలు గల వస్తువులను పరిశీలించును.<br>• ఘనం, దీర్ఘ ఘనం, స్థూపం మరియు వాటి వలరూపాల మధ్య సంబంధాన్ని అవగాహన చేసుకొనును. |
| | **ప్రాతినిధ్య పరచడం** | • క్రమ బహుభుజులను గీయడానికి సరియైన వస్తువులను ఎన్నుకొనును. తన ఎంపికకు కారణాలు చెప్పును.<br>• 3D ఆకారాలను 2Dగా కాగితంపై గీయును. |
| **చుట్టుకొలత భావన మరియు వైశాల్యం పరిచయం** | **సమస్యా సాధన** | • చతురస్ర మరియు దీర్ఘ చతురస్ర చుట్టుకొలతల వైశాల్యాల సమస్యలను సాధించును.<br>• పద సమస్యలను సాధించును. |
| | **కారణాలు చెప్పడం నిరూపణలు చేయడం** | • ఒక పటం యొక్క చుట్టుకొలత, వైశాల్యాల తేడాను వివరించును.<br>• ఇచ్చిన పటం యొక్క చుట్టుకొలతను కనుగొనును (2 కన్నా ఎక్కువ ఆకారాలు గల సందర్భంలో).<br>• ఒకే వైశాల్యం కలిగి వేరు వేరు చుట్టుకొలత కలిగిన చతురస్రాలకు, దీర్ఘ చతురస్రాలకు ఉదాహరణలిచ్చును.<br>• ఇచ్చిన పటాలలో ఒకే చుట్టుకొలత కలిగిన పటాలను గుర్తించును.<br>• చుట్టుకొలత వైశాల్యాలను కనుగొనుటలో దోషాలను గుర్తించి సవరించును. |
| | **వ్యక్తపరచడం** | • చతురస్ర, దీర్ఘచుతరస్రం, చట్టుకొలత మరియు వైశాల్యాలకు సూత్రాలను రాసి అందులోని పదాలను వివరించును. |
| | **సంధానం చేయడం** | • చుట్టుకొలత మరియు వైశాల్యాల ప్రమాణాల మధ్య సంబంధాన్ని నెలకొల్పును. |
| | **ప్రాతినిధ్య పరచడం** | • బహుభుజి వైశాల్యాన్ని షేడ్ చేయుట ద్వారా సూచించును. |
| **దత్తాంశ నిర్వహణ** | **సమస్యా సాధన** | • అవర్గీకృత దత్తాంశాన్ని వర్గీకృత దత్తాంశంగా నిర్మించును. |
| | **కారణాలు చెప్పడం నిరూపణలు చేయడం** | • పట్టికలోని సమాచారాన్ని పదాలలో వివరించును. |
| | **వ్యక్తపరచడం** | • దిమ్మె చిత్రాల, పటచిత్రాల గుణ-దోషాలను పోల్చును, వివరించును. |
| | **సంధాన చేయడం** | • నిత్యజీవితంలో దిమ్మె చిత్రాల, పట చిత్రాల వినియోగాన్ని అవగాహన చేసుకొనును. (సంవత్సరాల వారీ జనాభా, వార్షిక ఆదాయ – వ్యయాల పట్టిక, వ్యవసాయ ఉత్పత్తులు మొ॥నవి). |
| | **ప్రాతినిధ్య పరచడం** | • దత్తాంశాన్ని గణన చిహ్నాల ద్వారా సూచించును.<br>దత్తాంశాన్ని పట్టికల ద్వారా సూచించును.<br>దత్తాంశాన్ని పట చిత్రాలు, దిమ్మెచిత్రాలలో సూచించును. |

SCERT, TELANGANA

# LEARNING OUTCOMES

## MATHEMATICS — CLASS 6

## The learner....

- Reads the larger numbers in Indo-Arabic, English systems and compares the numbers.
- Applies L.C.M. and H.C.F. in real life situations.
- Explains properties of whole numbers. Explains significance of zero also.
- Solves problems involving addition and subtraction of integers.
- Solves problems in real life situations by using ratio and proportions.
- Solves problems in daily life situations involving addition and subtraction of fractions and decimals.
- Expresses relationships in a given situation in daily life in the form of an expression or equation by using variable. .
- Demonstrates an understanding of geometrical ideas like point, line segment, straight line, ray and curve.
- Identifies simple closed figures. Expresses angle, vertex and side of the figure in mathematical notations.
- Identifies circle and parts (center, diameter, radius, arc, and sector) in it and explains.
- Calculates perimeters of regular polygons and area of a given rectangle.
- Represents the data collected from real life situations in a tabular form by using tally marks and in a pictorial form and a bar graph.
- Identifies 3D shapes like sphere, cube, cuboids, cylinder, cone in real life situations on the basis of their fundamental properties.
- Demonstrates symmetry in objects by using symmetrical line.
- Draws multiple symmetrical lines to the figures wherever possible.

SCERT TELANGANA